మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 27 ఏప్రిల్ 2024 పేజీలు 8

## తెలంగాణ నాశనం కాకుండా

# యుద్ధం చేస్తా

- కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి
- రైతు బంధు ఉంటదో, ఉడుతదో
- అక్కరకురాని చుట్టం అరుణమ్మ
- పీఎం, సీఎం లు అన్నదమ్ములు
- మహబూబ్‌నగర్ రోడ్‌షోలో కెసిఆర్ ధ్వజం

2లో





# రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

**- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండ మైజేషన్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, పూర్తి చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సిహాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు ఇందులో భాగంగా 1090 ప్రిసైడింగ్ ఆఫీసర్స్,1089 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్,2266 ఓ పి ఓ, 150 మైక్రో అబ్జర్వర్స్ కు ఎన్నికల విధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ ర్యాండ మైజేషన్ ప్రక్రియ కార్యక్రమాని జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి, ను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకుడు రుచేస్ జైవన్షి, జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ First Year MPC లో 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ చరిత్రలో రికార్డు సృష్టించిన "ప్రతిభ"

469
MPC-I



H.TNo. 2456100728
C.Code : 56219
Aluri Shivashankar

MPC-I
468 S.HANSIKA H.TNo. 2456105127 - C.Code : 56219
468 Y. RAMESH H.TNo. 2456101319 - C.Code : 56237
468 K.YASHWANTH REDDY H.TNo. 2456104078 - C.Code : 56219
467 P.G. SINDHUJA H.TNo. 2456104161 - C.Code : 56237

BPC-I
437 M. SHRAVYA H.TNo. 2456104065 C.Code : 56237
436 Zainbin Mohammed H.TNo. 2456103798 C.Code : 56219
435 Azeen Kauser H.TNo. 2456103238 C.Code : 56237
434 C. Manju H.TNo. 2456106837 C.Code : 56237
434 K. Jhansi Rani H.TNo. 2456100336 C.Code : 56237
434 A. Akshitha H.TNo. 2456101806 C.Code : 56237
434 Saba Surayya H.TNo. 2456102038 C.Code : 56237

MPC-II
992 B.SATHVIKA H.TNo. 2456202813 C.Code : 56237
991 G.Kavya H.TNo. 2456202929 C.Code : 56237
990 M.Namitha H.TNo. 2456203434 C.Code : 56219
990 S.Lakshmi Pravalika H.TNo. 2456201166 C.Code : 56219
988 B. Chandu H.TNo. 2456204567 C.Code : 56208

BPC-II
988 R. CHANDRIKA H.TNo. 2456202763 C.Code : 56237
986 G.Soundarya H.TNo. 2456201611 C.Code : 56237
986 Shagufta Naaz H.TNo. 2456205318 C.Code : 56237
986 Supraja Eedgi H.TNo. 2456202996 C.Code : 56219
986 M. Supriya H.TNo. 2456204994 C.Code : 56237

ఇంతటి ఘన విజయానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు అందరికి అభినందనలు.

MPC-I & BiPC-I లో 400కు పైగా మార్కులు సాధించినవారు 452
MPC-II & BiPC-II లో 900కు పైగా మార్కులు సాధించినవారు 435

శ్రీ సాయి విద్యా సంస్థలు
ప్రతిభ జూనియర్ కళాశాలలు
ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, మహబూబ్‌నగర్.
College Codes : 56219, 56237, 56208.
Cell : 9949896160, 9985095857, 9346232166

## వాహనాల తనిఖీల్లో పట్టుబడిన 60 వేలు : ఎస్ఐ రాజశేఖర్




**చారకొండ మేజర్‌న్యూస్:** లోక్సభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. చారకొండలోని టోల్ ప్లాజా వద్ద కారులో 60 వేలు నగదు పట్టుబడిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చారకొండ మండల కేంద్రానికి చెందిన అశోక్ జ్యూవెలర్స్ కొనుగోలు పనిమీద కారులో హైదరాబాద్ కు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు అతని వద్ద లేకపోవడంతో డబ్బును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి పంపించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ హరిలాలు, లక్ష్మయ్య, ఉన్నారు.

## పార్టీ కోసం పరితపిస్తున్న నేత అభిమన్యురెడ్డి

### - కెసిఆర్‌కు అభిమన్యురెడ్డిని పరిచయం చేసిన లక్ష్మారెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డిని శుక్రవారం ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావుకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి స్వయంగా పరిచయం చేయించారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం అభిమన్యు రెడ్డి చేస్తున్న కృషిని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కేసీఆర్ కు వివరించారు. పార్టీకి అభిమన్యు రెడ్డి లాంటి యువతరం, నవతరం నాయకత్వం ఎంతో అవసరమని, ప్రజా సమస్యలపై పోరబాటు సాగించాలని కేసీఆర్ దేశానిర్దేశం చేశారు.

## ధ్వజస్తంభ, బొడ్రాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగరాల మొదటి సెంటరులో ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు బొడ్రాళ్ల ప్రతిష్ట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాలో చిన్నారెడ్డి హాజరైనారు వారి వెంట డిసీసీ అధ్యక్షులు మరియు శ్రీరంగాపురం జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల గౌరవ అధ్యక్షులు ఈశ్వరన్న, పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు టౌన్ అధ్యక్షులు వెంకట రాములు, బునాదిపురం నరేందర్, రైతు సంఘం అధ్యక్షులు రాముడు, పాతపల్లి రామచంద్రి, శ్రీరంగాపురం కాంగ్రెస్ నాయకులు వార్డ్ మెంబర్ రామచందర్, రామరాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు, శివ నారాయణ నరేందర్ రెడ్డి బాలరాజు రాముడు శేఖర్ బహుజన రమేష్ కురుమూర్తి గ్రామ అధ్యక్షుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల మాజీ యూత్ అధ్యక్షుడు కావాలి బాలస్వామి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన మండల మాజీ యూత్ అధ్యక్షులు కావలి బాలస్వామి శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు యాదవ్, పెద్దమందడి మాజీ జడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సాయి కుమార్, పెద్ద బాలపీరు, సావుకారి తదితరులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, చిల్కటోన్‌పల్లి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాశనం కాకుండా యుద్ధం చేస్తా

(మొదటిపేజీ తరువాయి)





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** దశాబ్దాలుగా దగా బడుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని తాను ప్రాణాలను లెక్క చేయకుండా తీసుకొస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డమైన హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని తన కళ్లముందు ఇది జరిగితే సహించేది లేదు. పెద్ద ఎత్తున యుద్ధం చేస్తా ఖబర్దార్ అంటూ మాజీ ముఖ్యమంత్రి టిఆర్‌యస్ అధినేత కెసిఆర్ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో టిఆర్‌యస్ ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెసిఆర్ హాజరయ్యరు. క్లాక్‌టవర్ వద్ద అశేష కార్యకర్తల మధ్య ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల పరిపాలన తీరుపై మండి పడ్డారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ మహబూబ్‌నగర్ జిల్లాకు చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. అచ్చేదిన్, జన ధన యోజన, అమృత్‌కాల్, ఆత్మ నిర్భోవ్, ఫసల్ భీమ యోజన వంటి మాటలు చెప్పడం తప్ప మోడీ సర్కార్ దేశానికి చేసిన సేవలు ఏమీ లేవు అన్నారు. ప్రజల పాలను మంచిగా ఉందని వారికి వారే చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, నల్ల చట్టాల ద్వారా 750 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారు అని కేంద్ర చట్టం ప్రకారం అన్ని జిల్లాలకు నవోదయ పాఠశాలలు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజి ఇవ్వాల్సి ఉండగా మోడీ మొండిచెయ్యి చూపించారు. ఇక్కడ పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి డికె అరుణ అక్కరకురాని చుట్టంగా ఆయన విమర్శించారు. మన నీళ్ళను ఆంధ్రప్రాంతానికి తరలించడంలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు. అప్పటి మంత్రి రఘువీరారెడ్డికి హారతి పట్టి నీళ్ళలను అప్పగించిన ఆమెకు ఓటు చెందుకు వెయ్యాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి భాష అభ్యంతర కరంగా ఉన్నాయి అన్నారు. ఈయన పాలనలో రైతుబంధు, రైతుభీమా ఉంటదో, ఊడుతదో అనే అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణను నాశనం చేసేందుకు చూస్తే సహించను.




ప్రజాబలంతో యుద్ధం చేస్తా అని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటేఅని పిఎం, సీయంలు అన్నదమ్ములు అని విమర్శించారు. దేవుళ్ళ పేర్లతో ఓట్లు అడిగే అరుణను గెలిపిస్తారా, సెక్యులర్ భావాలు ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపిస్తారో మీరే తెల్చుకోండని కెసిఆర్ అన్నారు. ఈ రోడ్‌షో కార్యక్రమంలో టిఆర్‌యస్ జిల్లా అధ్యక్షులు డా॥ లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, పట్నం నరేందర్, చిట్టెం రాంమోహన్ రెడ్డి, యస్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

### - ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ విస్లావత్ గోపాల్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాజపూర్ మండలంలో కొనసాగనున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ విస్లావత్ గోపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఈమేరకు ఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి, కల్లేపల్లి, యారోన్ పల్లి, బీబీనగర్ తండా, నాన్ చెరువు తండా, (ప్రేమిలితండా సేవ్య తండా), ఈద్గాన్ పల్లి, మల్లేపల్లి గ్రామాలలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం





**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ బికే గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ భారీ మెజార్టీతోగెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ రాములు యాదవ్ కృషితో రెండవ వార్డులో తీరిన విద్యుత్ లో వోల్టేజి సమస్య

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్‌లో భవాని మాత టెంపుల్ సమీపంలోని ఇండ్లకు గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య రావడంతో ప్రజలు కౌన్సిలర్ రాములు యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కౌన్సిలర్ విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను గుర్తించి ట్రాన్స్ ఫార్మర్ దగ్గర మరమత్తు చేయించారు. ఎర్త్‌కు నీరు పట్టడంతో లోవోల్టేజ్ సమస్య ఉన్నట్లు గుర్తించారు. ట్యాంకర్ తో ఎర్తుకు నీరు పోసి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు 2వ వార్డు కౌన్సిలర్ రాములు యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## కొత్తకుంట తాండాలో ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్ట



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్త కుంట తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ధ్వజ స్తంభం ప్రతిష్ఠ మహోత్సవ కార్య క్రమనికి మాజీ మంత్రి బీఆరెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యువ నాయకులు అభిమన్యు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన విగ్రహావిష్కరణ ధ్వజ స్థంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారులు వేదపండితుల మంత్రోచ్ఛారణతో కార్యక్రమాన్ని నిర్వహించి భజనలు చేస్తూ, టపాసులు పేల్చుతూ, శాలువలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండా ప్రజలను సురక్షితంగా చూడాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని పూజించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీపీ ఆనంతయ్య, మండల అధ్యక్షుడు మడేమోని నర్సింహులు చందర్ నాయక్ బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వనపర్తి పట్టణంలోని 4వ వార్డు, 5వార్డు నర్సింగయ్య పల్లి, వస్య తాండ, బాలానగర్ లలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేపట్టి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మార్నింగ్ వాక్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ,మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, మాజీ కౌన్సిలర్, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళ వికలాంగుల, మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ సేవాదళ్, అన్ని వార్డుల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ధన్వాడ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్‌గా కాడం కీర్తి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల కేంద్రానికి సంబంధించిన కాడం హనుమంతు, కాడం కల్పన యొక్క కూతురు అటువంటి కాడం కీర్తి ధన్వాడ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ గా రావడం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సొంత ఊరిలో డాక్టర్ వృత్తి చేయడం చాలా సంతోషమని ప్రజలకు ఎల్లవేళలా తను వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ కాడం కీర్తి తెలిపారు.

## పాలమూరు బస్సు యాత్రకు బయలుదేరిన ధన్వాడ టిఆర్ఎస్ నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** కెసిఆర్ సర్ బస్సు యాత్రలో భాగంగా నారాయణ పేట తొలి శాసనసభ్యులు మరియు జిల్లా పార్టి అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు చలో పాలమూరు బస్సు యాత్రకు బయలు దేరిన వారిలో చీరాల కొండారెడ్డి, జుట్ల శ్రీనివాస్ గౌడ్, నాసర్ ఖాన్, నేరెటి ఉషనప్ప ముదిరాజ్, రఫీ, భాను,మల్లేష్ గౌడ్, కరీ నర్సప్ప, ఇర్ఫాన్, శివారెడ్డి, నజీబ్, వడ్ల శాంతి చారి, మొదలగువారు బయలుదేరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## - పార్టీలోకి సాదారంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జిల్లా గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు కందూరు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లోకా రెడ్డితో పాటు మరో 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, జడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్థానికుల సలహా, సూచనల, కోరిక మేరకు పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలోచేరిన వారికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఎలాంటి గౌరవం దక్కలేదని కేవలం ప్రజా ప్రతినిధులుగా ఉన్నామే తప్పా పాలన మాత్రం మా చేతులలో లేకుండా ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే.





**అచ్చంపేట మేజర్ న్యూస్:** పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీలో పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు, శ్రేణులు, అభిమానులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు ఓట్లేస్తే నట్టేట ముంచారనీ, మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు అంతటి శివకృష్ణ, రమేష్ రావు, సుంకరి బాలరాజు, నాయకులు శంకర్ మాదిగ, శ్రీశైలం, అశోక్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం మద్దతు ఇవ్వండి

## - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి కోరారు. ఇండియా కూటమి లో భాగమైన సిపిఎం పార్టీ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన శుక్రవారం సిపిఎం నాయకులను ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో కలిసి మద్దతు కోరుతూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రజాస్వామ్య లౌకిక విలువలను కాపాడుకోవాలని, బిజెపి పతనమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బిజెపి నామరూపాలు లేకుండా చేయాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా మెజార్టీతో తనను గెలిపించాలని, తాను గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, కష్టజీవులు పేదలు వివిధ వర్గాల తరపున పనిచేసే సిపిఎం నాయకులు అందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. రాష్ట్రంలో భువనగిరి నియోజకవర్గం తప్ప మిగతా 16 స్థానాల్లోనూ సిపిఎం పార్టీ ప్రజా సంఘాలు నిర్విరామంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తుందని, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రైతులు కూలీలు శ్రామిక వర్గానికి తీవ్ర నష్టం చేసే బిజెపిని చిత్తుగా ఓడించ డం కోసం తమ పార్టీ పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, తెలిపారు. సమావేశంలో మహబూబ్నగర్, వనపర్తి, నారాయణపేట సిపిఎం జిల్లా కార్యదర్శులు ఏ. రాములు,ఎం డి జబ్బర్, వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సిపిఎం నాయకులు వెంకట్ రాములు, ఎన్.కురుమూర్తి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు అంకిభావంతో పనిచేస్తే, వారికి తప్పక గుర్తింపు వస్తుంది

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేట, టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని మక్తల్, మాగనూరు, ధన్వాడ, నర్వ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులలో నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, పిపిలు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందిస్తూ, రివార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో నేరస్తులకు శిక్ష పడడానికి కృషి చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో పోటీపడి విధులు నిర్వర్తిస్తే రివార్డులు, అవార్డులు అవే వస్తాయని కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. రివార్డ్స్ అవార్డ్స్ అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని మరియు బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. డి.ఎస్.పి.ఎన్ లింగయ్య, ఎస్.బి సిఐ రమ్ లాల్, మక్తల్ సీఐ చంద్రశేఖర్,మక్తల్ ఎస్ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి,మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్ఐ కుర్మయ్య,ధన్వాడ ఎస్సై రమేష్,డి.సీ.ఆర్.బి ఎస్ఐ సునీత.పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లు,వేణుగోపాల్. కబీర్ , రామాంజనేయులు, రవీందర్ నాయక్, అధికారులు ఎస్పీ చేత రివార్డు లు అందుకున్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవము



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటీ హెల్త్ అధికారి రామయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మలేరియా నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఇంటి ఆవరణలో మురుగునీటి నిలువలు ఉండటం కారణంగా దోమలు తయారై అవి మనుషులను కుట్టడం ద్వారా మలేరియా జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉంటుందని వివరించారు, మలేరియా జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమతెరలు వాడుతూ వేపాకు పొగలు వేసుకోవాలని సూచించారు, ప్రజలు మలేరియా బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నారంలో ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో చెన్నారం గ్రామంలో శుక్రవారం ఆంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, మేఘారెడ్డి కలిసి ప్రత్యేక పూజలు, అర్చన సంకల్ప కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, ఉమ్మడి మండల నాయకులు సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్, సురేష్ ,బీరయ్య, సాయిరాంరెడ్డి, జంగం రాములు, వెంకటస్వామి, జంగం బాలయ్య, మహేష్, రౌద్రారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రైన్స్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోనీ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేన్స్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రక్షిత మహిళా సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అంబలిని పంచారు పట్టణంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన మహిళా సొసైటీ సభ్యులను అభినందించారు.

## దండాపూర్లో గ్రాడ్యుయేషన్ డే



**జడ్చర్ల మేజర్న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుగుణ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ అరవింద్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ రామేశ్వరి ,సువర్ణ , హెల్పర్స్ పద్మ , మహేశ్వరీ విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చులపై నిఘా ఉంచాలి

### - నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్



**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టి ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సిలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి. విజిల్ యాప్ ద్వారా వచ్చివ ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు, వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు. మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కాగా వారి ఖాతాలో జమ చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎ. ఒ భాను ప్రకాష్, సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు

## ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన నారాయణ పేట జిల్లా, పట్టణానికి చెందిన విద్యార్థులను శుక్రవారం జిల్లా కేంద్రం లోని సివిఅర్భవన్లో నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి వారిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన బోయ లహరిక, పోషల్ అనన్య,మరియు మహతిశ్రీ లు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు గాను 467మార్కులు వచ్చినందుకు అలాగే దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామానికి చెందిన వడ్ల నారాయణ కూతురు వడ్ల భావని బైపిసి లో 435/440 , మల్లప్ప కుమారుడు చెట్టు కింది శ్రీనివాస్ ఎంపిసి గ్రూపు లో 466/470, బాలకిష్ట కుమారుడు గోపాల్ ఎంపిసి లో 441/ 470 ప్రథమ శ్రేణి లో పాస్ కావడంతో మాజీ డిసిసి అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి , ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకంటూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని,దానికి చేరుకోనేవరకు చదువును కొనసాగించాలన్నారు.తల్లిదం డ్రులు ఆడపిల్లలను భారంగా భావించకుండా వారిని చక్కగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.విద్యార్థుల కు తనవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మరియు పుర కౌన్సిలర్ ఎండి. సలీం, నాయకులు వెంకు గౌడ్,మసి పవన్, కుర్వ మనోజ్, మాజీద్, మైనొద్దీన్, హసనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

### -స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ - మెప్మా సిబ్బందికి అవగాహన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్, మున్సిపల్ కమీషనర్ రాజయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పాత బజార్ హనుమాన్ మందిరం వద్ద మున్సిపల్ కమీషనర్ రాజయ్య అధ్యక్షతన మెప్మా సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా మెప్మా సిబ్బంది తప్పక తమ తమ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజయ్య మాట్లాడుతూ ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్లో పాల్గొనాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రజల్ని చైతన్యపరిచేలా నినాదాలు ఇచ్చారు. ఓటర్లందరూ ఓటింగ్లో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని కళాజాత బృందం పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్, మెప్మా జడ్చర్ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సునీత, లక్ష్మీ, మాసూం బాబా, సాధిక్, 200 మందికి పైగా మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎన్ ల్యాబరేటరీ రిక్రూట్మెంట్ ఇంటర్వ్యూలు






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేర్ కలందర్ బాషా అధ్యక్షతన, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యములో ఎంఎస్ఎన్ ల్యాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ హైద్రాబాద్ రిక్రూట్మెంట్ కొరకు ఉదయం 10:30 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎన్ ల్యాబరేటరీ హ్యూమన్ రిసోర్స్ పర్సన్స్ జోషి ఆంటోని, దినేష్ విచ్చేసి విద్యార్థులకు వ్యాసరచన నైపుణ్యాలపై పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనపరిచిన 50 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, లవీన మంజులత, కృష్ణమూర్తి, టిఎస్కెసి సమన్వయ కర్త మనోజ్ కుమార్, హరిబాబు, కరుగాకర్, సుబ్రహ్మణ్యం, మగ్బుల్ అహ్మద్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు %+%. కిషన్ రెడ్డి, బీజేపీ సిద్ధాంతం, ఆదర్శలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలసి అన్ని కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారని మీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పతిష్టపరిచి అన్ని వర్గాలలో మరింతగా బీజేపీ పార్టీని విస్తరించడానికి కృషి చేస్తారని ఆశించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని నియమించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి నియామక పత్రాన్ని పంపిణీ చేశారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరు బాధ్యత ఉండాలని స్థానిక చర్చ్ పాస్టర్ ఎ.ఎస్. గిద్యోన్ సంఘం ఛైర్మెన్ జి.మోషే అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న అనేక సెక్షన్లు, ఆర్టికల్స్, కుల మతాలకు అతీతంగా, ఆర్థిక స్థితిలో నిమిత్తం లేకుండా, సామాజిక హెూదాతో సంబంధం లేకుండా సమాన అవకాశాలు పొందడానికి రాజ్యాంగం ప్రతి మనిషికి హక్కులు,రిజర్వేషన్లు కల్పించిందన్నారు.రేపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబిసి గ్రౌండ్ లో జరుగు బహిరంగ సభకు ఎస్సీ ఎస్టీ, బీసీ ,మైనార్టీ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాస్టర్ చర్చ్ కౌన్సిల్ నాయకులు రాజులు, సి.సుదర్శన్,జి.వోగు, ఎస్.శేఖర్, జి.ప్రతాప్, సి.యాకోబు,ఎస్. మలగర్ , ఎండీ.బాబు, జి.అబ్రహం, ఎస్.ఫిలిప్, జి.నెహెమ్య, తదితరులు పాల్గొన్నారు.

## అకస్మికంగా జిల్లా సబ్ జైల్ తనిఖీ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి.సబిత నాగర్ కర్నూలు జిల్లాలో గల సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని మరియు వారు వ%శీ%డే పదార్థాలను పరిశీలించారు. మరియు బాత్రూంలను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడుతూ ఎవరికైనా ఆర్థిక స్తోమత లేక వకీలును పెట్టుకునే సామర్థ్యం లేనిచో వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. జైలు ఆవరణలను , వంట గదులను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జైలు సూపర్డెంట్ ను ఆదేశించారు.

## ఆలయాలను దర్శించుకున్న మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి సతీసమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆవలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. అంతకంటే ముందు స్వామి వారి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్.బసు.యాత్రకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దళిత బాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బస్సు యాత్ర సందర్భంగా.దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో నీ బలుసుపల్లి బసాయిపల్లి గుడిబండ ఈల్లా తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున చెలో కేసీఆర్ బసు యాత్ర తరలి వెళ్లిన తెరాస నాయకులు.

# వరి ధాన్య సేకరణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా వరి ధన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం గద్వాల మరియు ఇటిక్యాల మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని, సేకరించిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాల నుండి మిల్లర్లు ధాన్యం రవాణాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా ఉష్ణోగ్రతలు పెరుగు తున్న దృష్ట్యా రైతులకు టెంట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని ఏపీఎం, సిసి లను ఆదేశించడం జరిగింది.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఓబిసి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్

### - ఇంటర్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన మణికంఠకు సన్మానం



**లింగాల, మేజర్ న్యూస్:** చదువుకోవాలని కోరిక బలంగా ఉన్నప్పుడు ఎంతటి ఉన్నత లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చునని,చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని, అందుకు నిదర్శనం ఇంటర్ ఫలితాలేనని ఓబిసి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ అన్నారు. ఇంటర్ ఫలితాలలో సత్తా చాటుతూ రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు ,జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థి మణికంఠకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. కులవృత్తిని నమ్ముకొని పేదరికంతో కుటుంబ భారాన్ని మోస్తు కష్టపడుతున్న కృష్ణమాచారి తన కుమారుడు మణికంఠను ఇంటర్మీడియట్ చదివిస్తున్నాడని తెలిపారు. తండ్రి పడుతున్న కష్టాలను కళ్లారా చూస్తూ పెరిగిన మణికంఠ తండ్రి ఆశయాలను ఒమ్ము చేయకుండా కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఇంటర్ బైపీసీ నందు 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. మారుమూల లింగాల ప్రాంతానికి చెందిన మణికంఠ ఉత్తమ ప్రతిభ కనపరచడం స్పూర్తిదాయకమని అన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివితే బంగారు భవిష్యత్తు సాధించవచ్చునని ఈ ప్రాంతం గర్వించే విధంగా విద్యార్థిని చేర్చి దిద్దిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడు, ఓబిసి,జిల్లా కోఆర్డినేటర్ మోకాళ్ళ వెంకటేష్ , ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణుచారి, శ్రీశైలం, చంద్రమోహన్, శ్రీశైలం, బాలరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి సామాజిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి : ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** దేశ సమగ్రత, సామాజిక న్యాయం కోసం ఓబీసీలు అందరూ ఏకతాటిపై నిలువాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ అన్నారు. ఓబిసి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ పిలుపుమేరకు ఈనెల 29న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్స్ లో నిర్వహించు ఓబిసి సామాజిక సమ్మేళనాన్ని కులాలకు, పార్టీలకు అతీతంగా కుల సంఘాలతో కండువలు లేకుండా ఓబీసీలు హాజరుకావాలని కోరారు. జిల్లా స్థాయి ఓబీసీల సామాజిక సమ్మేళనంలో వక్తలు రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై అవలంబించాల్సిన విధి విధానాలపై కల్పిస్తూ దిశ నిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడు, ఓ బిసిజిల్లా కోఆర్డినేటర్ మోకాళ్ళ వెంకటేష్, ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణు చారి శ్రీశైలం ,చంద్రమోహన్, శ్రీశైలం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ, బి.ఆర్.యస్,ఎంపీలుగా గెలిచి మక్తల్ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలి

### - పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం చదువుకున్న యువత బాగా ఆలోచన చేయండి ఒక్కసారి గతంలో గెలిచిన కాంగ్రెస్ బీజేపీ బి.ఆర్.యస్ నేతలు ఒక మంచి పని అన్న చేశారా!! ఈ ప్రాంతంకు అని రామలింగం ప్రశ్నించారు. అస్సలు యం.పి గా గెలిస్తే ఏమి అభివృద్ధి పనులు చేయాలో ఏ నియోజకవర్గంలోనైనా చెప్పరా?? కనీస అవగాహన లేని వాళ్ళు కు డబ్బులకు ఓటు అమ్ముకొని ఈరోజు మన జీవితం మనమే ఆగమాగం చేసుకున్నాం అని అవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తే పార్లమెంట్ నుండి వచ్చే నిధుల వివరాలు ఇప్పటివరకు ఎవరికైనా వెల్లడించారా వాళ్ళ అవసరం కోసం ఎలక్షన్ లో వచ్చి కలెక్షన్లు చూపించి నిరుద్యోగ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆగ్రా వ్యక్తం చేశారు కాబట్టి ప్రజలారా ఒక్కసారి బాగా ఆలోచించండి మనం వేసే ఓటు ఒక దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుంది కాబట్టి నాలాంటి యువతకు అవకాశం ఇవ్వాలని స్వతంత్ర అభ్యర్థి రామలింగం కోరారు.

## ఆలయ నిర్మాణంలో పాల్గొన్న సీఎం సోదరులు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి కృష్ణారెడ్డి జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డిలుహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన ఆలయం నిర్మాణానికి సీఎం ప్రత్యేక చొరవ తీసుకొని నాలుగు కోట్ల నిధులు మంజూరు చేసి ఆలయాన్ని అంగరంగ వైభవంగా నిర్మించనున్నట్లువారు తెలిపారు .సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీపీ బీమమ్మ లాలూ యాదవ్ పర్వతాలు కుమార్ శేఖర్ తో పాటు గ్రామంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు సీఎం సోదరుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పులిజాల కృష్ణారెడ్డి వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29న మండల సర్వసభ్య సమావేశం

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పిసుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈసమావేశాన్ని మండల మహిళా సమైక్య సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈసమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## పాగుంట వెంకన్న స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహానంది రెడ్డి, ఆనంద్ గౌడ్, పద్మరెడ్డి, తిమ్మరెడ్డి, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, గుంతాబాయి శ్రీను, రామకృష్ణ, గట్టు రంగప్ప, లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

## పేదింటి కుటుంబాలకు అండగా నిలుస్తున్న జీకేఆర్ ఫౌండేషన్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన హరిజన్ రాములు ధర్మపత్ని హరిజన్ లక్ష్మమ్మ గార్ల కనిష్ట పుత్రిక శ్రీ నిత్య వివాహము అర్జున్ తో కుదరగా నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ లక్ష్మమ్మ రాములు దంపతులు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ గారిని పుస్తే మెట్టెలు సహాయం కోరగా వారు తక్షణమే స్పందించి వారి కుమార్తె వివాహానికి పుస్తే మెట్టెలుశుక్రవారం నాడు అందించడం జరిగింది. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఓబీసీ అధ్యక్షులు గోపాల్ కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ అజిలాపూర్ మాజీ సర్పంచ్ చిన్నయ్య సైబ శ్రీనివాస్ ఓన్నడి రాజు కావాలి నాగరాజు, గ్రామస్తులు పాల్గొనరు.

## చెన్నారం గ్రామంలో ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం చెన్నారం గ్రామం లో శుక్రవారం ఆంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో మాజీ మంత్రి ,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎక్సైజ్ శాఖ మినిస్టర్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ గ్రామంలోని ఎం కే గార్డెన్ ఫంక్షన్ హాల్లో అధ్యక్షులు డిసిసి అచ్చంపేట డా.వంశీకృష్ణ, అమ్రాబాద్ మండల జడ్పిటిసి డాక్టర్ అనురాధ బావ కీ.శేఎం చిక్కుడు రామస్వామి కుమారుడు చిక్కుడు ద్రమోహన్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని విలేకరి వెంకటేష్ కూతురు వివాహ వేడుకలకు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి హాజరై దంపతులను ఆశీర్వదించాడు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు బీసీ సెల్ మండల అధ్యక్షులుదేవరాజుయాదవ్ హొటల్ శీను పుల్లయ్య యాదవ్ తదితరులున్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### - కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని సమీకృత సముదాయాల భవనంలోని ఎన్ఐసి హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో, ఓటర్ స్లిప్పుల పంపిణీ, హెూమ్ ఓటింగ్, బూత్ లెవెల్ ఏజెంట్, ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్స్ అంశాలపై రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్స్ 92 ఏర్పాటు చేశామని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తామని, ఓటర్ అందరికీ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ఈనెల 25 నుంచి వచ్చే నెల 8వ తారీకు వరకు పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ సంబంధిత తాసిల్దార్ల పర్యవేక్షణలో బిఎల్ఓల ద్వారా పంపిణీ చేసేందుకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని వివరించారు.తమ బూత్ పరిధిలో %దీూా% ఓటర్ స్లిప్‌ను నమోదిత ఓటరుకు లేదా ఓటరు కుటుంబంలోని సభ్యునికి అందజేస్తామన్నారు. %దీూా% ఓటర్ స్లిప్‌ను స్వీకరించినందుకు రసీదుగా, రిజిస్టర్‌లో ఓటర్ స్లిప్ పంపిణీ చేయబడిన వ్యక్తి యొక్క సంతకం లేదా బొటనవేలు ముద్రను తీసుకుంటారని చెప్పారు. ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం జిల్లా, నియోజకవర్గ పోలింగ్ బూతు అధికారుల నేతృత్వంలో నిర్దేశిత గడువులోగా పంపిణీ చేసేందుకు బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకున్నామని, ఓటర్ స్లిప్పుల కార్యక్రమంలోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాలు పంచుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే ప్రతి కుటుంబానికి ఓటరు గైడ్ ను అందజేస్తారన్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు 40% పైబడిన వికలాంగులకు ఫారం 12 డి అందజేయడం జరిగిందని ఏ రోజు ఎక్కడ హెూమ్ వోటింగ్ జరుగుతుందనే పూర్తి వివరాలు లిస్ట్ అందజేయడం జరుగుతుందని బూత్ లెవెల్ ఏజెంట్ హాజరై ఓటింగ్ ప్రక్రియను పరిశీలించవచ్చని చెప్పారు. హెూం ఓటింగ్ ప్రక్రియను ఆయా నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పోస్టల్ ఓటింగ్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు . అదేవిధంగా ఈరోజు నామినేషన్ల పరిశీలన పూర్తి చేశామని, నామినేషన్ల ఆమోద వివరాలను అందజేస్తామని చెప్పారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉంటుందని తెలిపారు. తర్వాత బ్యాలెట్ రూపకల్పన చేస్తామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు అంశాల సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వివిధ ఎన్నికల అంశాలను నివృత్తి చేశారు.జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సి సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేలంపాడు చెక్పోస్టులో ముమ్మరంగా తనిఖీలు

### - శుక్రవారం రూ. 50వేల 700 నగదు పట్టివేత



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వచ్చే నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతుండడంతో తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం రేలంపాడు తుంగభద్ర నది బ్రిడ్జి దగ్గర ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ నందు అటు ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ లోకి మరియు తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే వాహనాలను చెక్పోస్ట్ దగ్గర అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే వాహనాలలో ఎలాంటి నగదు తల్లి వెళ్లకుండా మరియు మద్యం తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్ర ప్రదేశ్ కు తరలించకుండా చెక్ పోస్ట్ నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తుంగభద్ర పిరిజి దగ్గర ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లో చెక్ పోస్ట్ ఇన్చార్జి అయూబ్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం రోజు రేలంపాడు గ్రామంలోని అల్లంపూర్ వస్తున్న ఓ వ్యక్తి వాహనాన్ని తనిఖీ చెయ్యగా రూ 50 వేల 700 రూపాయలు నగదు పట్టు బడడం జరిగిందని అధికారులు తెలిపారు. పట్టుబడిన నగదును జిల్లా అధికారులకు అప్పజెప్పడం జరిగిందని అధికారులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్రప్రదేశ్ కు మధ్యమున తరలించిన అట్టి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

# అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### -ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చాలి

### -నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా అంటూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. బోర్డర్ చెక్ పోస్ట్ లలో ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఎన్నికల సమయంలో అక్రమంగా నగదు, లిక్కర్, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని పాత అపెండర్లను బైండోవర్ చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి. ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని, సత్వరం పరిష్కరించి వారికి సరియైన న్యాయం అందించేలా చూడాలి. అలాగే పెండింగ్ లో ఉన్న ఎన్ బి దబ్లు లను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 08న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో కేసులను కాంప్రమైజ్ చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, డీసిఆర్బి డిఎస్పీ మహేష్, ఎస్ బి సిఐ రామ్ లాల్, సీఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, వసంత, రామ్ లాల్, శేఖర్ గౌడ్, భాగ్య లక్ష్మి రెడ్డి, మురళి, రమేష్, శ్రీనివాసులు, కుర్మయ్య, నవీద్, %వీణ% అబ్దుల్ ఖాదర్, సునిత, స్టేషన్ రైటర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

# రంజిత్‌రెడ్డికి విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడాలి

## - బండారి ఆగిరెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి -అల్లవాడలో కాంగ్రెస్ ప్రచారం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26) ꞉పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలో శుక్రవారం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో గత పదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం చేసిందేమిలేదని, రైతులకు నల్ల చట్టాలు తెచ్చి నట్టేటా ముంచిందన్నారు. బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆగస్టు 15లోపు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎలా గద్దె దించారో... దేశంలో కూడా బీజేపీని గద్దె దించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

# దర్గా వద్ద ప్రార్థనలు నిర్వహించిన ఎంపిటిసి దంపతులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26 )కుల మతాలకతీతంగా అన్ని మతాల సారాంశం ఒక్కటేనని తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక సాంప్రదాయాలు వాటికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ అన్నారు. శుక్రవారం గౌరారం గ్రామంలో తన వ్యవసాయ పొలంలో ఉన్న హజ్రత్ జహంగీర్ బాబా దర్గా వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చాదర్ సమర్పించి ప్రత్యేక ఫాతిహాలు దువాలు నిర్వహించారు.

# పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.21వేల ఆర్థికసహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్‌కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ తన కుమారుడి స్మారకార్థం ఏర్పాటుచేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ మండలంలోని ఏ గ్రామం, తాండలో పేదింటి వివాహాలు జరిగినా వారికి 21వేల రూపాయల ఆర్థక సహాయం అందజేయడంతో పాటు నూతన వధువుకు పట్టుచీర వంటి కానుకలు అందిస్తూ కొండంత భరోసానిస్తూ ఆడబిడ్డల తల్లిదండ్రులకు ధైర్యాన్ని కల్పిస్తున్నది. ఈ మేరకు కడ్తాల్ మండలంలోని గానుగుమర్లతాండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తాండకు చెందిన నేనావత్ సుగుణ, భీమా దంపతుల కూతురు మాన్విక వివాహానికి హాజరై తన ట్రస్ట్ ద్వారా 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు పట్టుచీరను దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పేద గిరిజన దంపతులు, కుటుంబీకులు దశరథ్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, వైస్ ఎంపిపి ఆనంద్, సింగల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్ హరిచంద్ నాయక్, శ్వేత భూనాద్, మాజీ ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, శారద పాండు, నాయకులు భీమన్, లక్ష్మణ్, రమేష్, శ్రీను, రాజు, చందర్, శ్రీను, హరియా,



రాజేష్ , జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నజ్దిక్ సింగారంలో సకల దేవతల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

## బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 26): మండల పరిధిలో నజ్దిక్ సింగారంలో శ్రీ గొల్ల కేతమ్మ. శ్రీ భ్రమరాంబ సామెత. శ్రీ మల్లన్న స్వామి మరియు శ్రీ శ రేణుక ఎల్లమ్మ దేవత. శ్రీ చౌడమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనంతరం బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మానసిక ప్రశాంతత కోసం సకల దేవతలను విగ్రహాలు ప్రతిస్తంభించడం చాలా సంతోషకరమన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ ఆచార పరిశుద్ధానంద స్వామి. రేవల్లి రాజు శర్మ. అరవింద్ శర్మ. జంగయ్య యాదవ్. రాజు యాదవ్. శ్రీశైలం. మాధవచారి. జగదీష్ నందు. దా ర గణేష్. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ టాక్స్‌కి ఈ నెల 30 వరకు రాయితీ



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26)꞉ ఈ నెల 30 వ వ రకు రాయితీ ముగుస్తుందని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని స్థానికులు మీ యొక్క ప్రాపర్టీ టాక్స్ మీద ఉన్న 2024-25 సంవ త్సరానికి గానూ 5 రాయితీ అనేది ఈ నెల 30వ తేది వరకు ముగుస్తుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వాడుకొని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కొరారు. ప్రాపర్టీ టాక్స్ పే చేయడానికి క్రింది లింకు ద్వారా వినియోగించుకొవాలని అన్నారు.
https://cdma.cgg.gov.in/cdma_arbs/CDMA_PG/PTMenu

# ద్విచక్ర వాహనం నెంబర్, కలర్ మార్చి విక్రయించిన వ్యక్తులకు రెండు వేల జరిమానా విధించిన కోర్టు..


ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26 )ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో పరిధిలో మోటార్ సైకిల్ (ద్విచక్ర వాహనం) నంబర్ కలర్ మార్చి విక్రయించిన వ్యక్తులకు ఆమనగల్లు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి రెండు వేల జరిమానాతో కూడిన శిక్ష విధించినట్లు ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. 2021 సంవత్సరంలో ఆమనగల్లు గ్రామానికి చెందిన ముజాహిద్ తన చెత్త సేకరణ షాపులో ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఒక ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. ఈ వాహనాన్ని ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ అప్సర్ కు విక్రయించగా అప్సర్ అట్టి వాహనాన్ని ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి మరొక వ్యక్తి సహాయంతో ద్విచక్ర వాహనం యొక్క కలరు, నెంబర్ ప్లేట్ మార్చి అమనగల్లు పట్టణంలో తిరుగుతుండగా అప్పట్లో అట్టి వాహనాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి చార్జిషీట్ ను కోర్టులో దాఖలు చేశారు. ఇట్టి వాహనం కు చెందిన యజమాని మహమ్మద్ అబ్దుల్ సయ్యద్ 2020 సంవత్సరంలో చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ద్విచక్ర వాహనంపై మిస్సింగ్ కేసు కూడా నమోదయి ఉందని ఎస్సై తెలిపారు. పై విధంగా నెంబర్ ప్లేట్ కలర్ మార్చి మోసం చేసిన వ్యక్తులకు ఆమనగల్లు జె ఎఫ్ సి ఎం కోర్టు న్యాయమూర్తి కాటం స్వరూప రూ .2 వేల జరిమానా తో కూడిన శిక్షను విధించారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసినటువంటి అప్పటి ఎస్సై ధర్మేష్ సాక్షులతో కూడిన చార్షిట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. సాక్షులను త్వరితగతిన హాజరు పరిచిన ఎస్సై కే. బలరాం కోర్టు కానిస్టేబుల్ బి.శంకర్ లను షాద్ నగర్ ఏసిపి అభినందించినట్లు ఎస్సై తెలిపారు.

# ఫెయిల్ అయినంత మాత్రాన ఆత్మహత్యలు పరిష్కారం కాదు : కడ్తాల్ జడ్‌పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు మనస్థాపానికి గురై బలవన్మరణానికి పాల్పడకూడదని, ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. పరీక్షల్లో ఫెయల్ అయినవారు మరింత పట్టుదలతో అభ్యాసం చేసి ఉత్తీర్ణులయ్యేందుకు కృషిచేసి కని పెంచిన తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈనెల 24న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడాతో ఫెయిల్ అయినందుకు కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి సోమరాజు ఉదయ్ మనస్థాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకొని బలవన్మమరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ వెంటనే రావిచెడు చేరుకొని స్థానిక నాయకులతో కలిసి ఉదయ్ తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం ఉదయ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోపాల్, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ సర్పంచ్ భాగ్యమ్మ జంగయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు వీరయ్య, రావిచేడ్ బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు రమేష్, నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్26):వృద్ధుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామం లో నివాసముండే మహమ్మద్ ఆస్లాం 12 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం అతని కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ లోని అత్తాపూర్ కు వచ్చారు. మూడు రోజుల క్రితం అతని కుటుంబ సభ్యులు బతుకుదెరువు కోసం జల్ పల్లి గ్రామానికి వచ్చారు. ఈనెల 25 న సుమారు 12 గంటల సమయంలో మొహమ్మద్ అస్లం తల్లిదండ్రులు కుసుంబి మరియు సదక్ అలీ వయస్సు 67 సంవత్సరాలు. జల్ పల్లి మసీద్ దగ్గర కూరగాయలు కొనడానికి వెళ్లారు. కూరగాయలు కొన్న తర్వాత అతని తల్లి బస్సు ఎక్కి వెళ్ళింది. తర్వాత తన తండ్రి బస్సులో కనిపించకపోవడాన్ని గమనించి అతను తదుపరి బస్సులో వస్తాడని ఆమె అనుకొని, ఇంటికి చేరుకుంది. కానీ అతని తండ్రి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. మొహమ్మద్ అస్లాం అతని తండ్రి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోగొట్టుకున్న పర్సు, నగదు బాధితునికి అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 26 )ఆమనగల్లు కూరగాయల మార్కెట్ వద్ద సాకిబండ తండా కు చెందిన బిచ్యా అనే వ్యక్తి తన పర్సును పోగొట్టు కున్నారు. అతను వెంటనే ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పెట్రోల్ మొబైల్ కానిస్టేబుల్ శివకుమార్, సిసిటివి ఇంచార్జ్ కానిస్టేబుల్ రఘునాయక్ వెంటనే స్పందించి సీసీ కెమెరాల సహాయంతో పోగొట్టుకున్న పర్సును తీసుకున్న వ్యక్తిని గుర్తించి అతని నుంచి స్వాధీనపరచుకొని బాధితునికి పర్సులో ఉన్న నగదు రూ. 3500/ లను బాధితునికి శుక్రవారం ఆమనగల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై బలరాం నాయక్ సహాయంతో అందజేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుర్రంగడ్డ గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్వహిస్తున్న పనులను డిఆర్డిఓ నర్సింగరావు శుక్రవారం పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ముఖ్యంగా త్రాగు నీరు సౌకర్యము, షెడ్ నెట్టు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని సూచనలు ఇచ్చారు.






# నేత్రపర్వంగా గిరిజా కళ్యాణం

- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు
- ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ సతీమణి
- స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తజనం

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో స్వయంభు గా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ గిరిజా కళ్యాణం నేత్రపర్వంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. స్వామివారి కల్యాణానికి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాలయం నుంచి పాలక మండల సభ్యుల తో పాటు ఎమ్మెల్యే సతీమణి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ సతీమణి మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపానికి చేర్చారు. అక్కడ వేద పండితులు శాస్త్రక్తంగా శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు . ఈ కళ్యాణం లో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి భక్తులు పునీతులయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.





